నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 3 | సంచిక: 190 | సోమవారం, 04 నవంబర్, 2024 | పేజీలు - 4 | వెల : 3/-




## సీజనల్ వ్యాధులతో జాగ్రత్తగా ఉండాలి.

**– బిబి అనూష సత్తయ్య గౌడ్.**



వాస్తవ తెలంగాణ : చేవెళ్ల, అక్టోబర్ 03 వాతావరణ ప్రభావం వల్ల సీజనల్ వ్యాధులు పభావిల్లె అవకాశం ఉన్నందున ఆదివారం తంగడపల్లి లో సత్య సాయి సేవ సమితి శివం వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా సత్య సాయి సేవాసమితి వారు, మాజీ సర్పంచ్ అనూష సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ గ్రామం లో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం వల్ల ఈ వైద్యశిబిరాన్ని గ్రమస్తులు సద్వినియోగం చేసుకుని వాతావరణ ప్రభావం వల్ల ఏర్పడే సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని పేదల కోసం, రైతులకోసం గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం మంచి కార్యక్రమం అని వైద్యులను, సత్యసాయి సేవా సమితి వారిని కొనియాడారు. ఈ కార్యక్రమం లో మాజీ ఉపసర్పంచ్ బాల్ రెడ్డి, వార్డ్ సభ్యులు, తంగడి పల్లి భజన మండలి వారు, అనుబంద గ్రామమైన మడికట్టు గ్రామ ప్రజలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్యార్వీ వేడుకల్లో పాల్గొన ఎమ్మెల్యే కృష్ణారావు



కూకట్ పల్లీ నవంబర్ 03 (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లీ మున్సిపల్ హైదర్ నగర్ లోని దర్గా వద్ద ముస్లిం మైనార్టీ ప్రజలు నిర్వహించిన గ్యార్వీ వేడుకల్లో కూకట్ పల్లీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పర్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని అన్నీ మతాలు కులాలు ఒక్కటే అనే విషయాన్ని గుర్తించి మత సామరస్యంతో అందరూ ముందుకు వెళ్లాలని అన్నారు. అన్నీ మతాల సారం ఒక్కటేనని, ఒకరికి ఒకరూ ప్రేమా ఆప్యాయతలతో సహాయపడుతూ దేశాన్ని ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. హైదర్నగర్ ప్రాంతం తనకు రాజకీయంగా పుట్టినిల్లు వంటిదన్నారు. ప్రజా ప్రతినిధిగా మొదటి ప్రస్థానం హైదర్ నగర్ లో మొదలయ్యిందని అప్పటి నుంచి వెనుదిరిగి చూడకుండా మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందటం జరిగిందన్నారు. తనను కౌన్సిలర్ గా గెలిపించిన హైదర్ నగర్ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషిచేసినట్లు తెలిపారు. శ్మశాన వాటికలకు, పాఠశాలలకు, ప్రార్థన స్థలాల కోసం భూములను కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, మొహమ్మద్ గౌసుద్దీన్, గొట్టిముక్కల బాస్కర్ రావు, స్థానిక నాయకులు కలీమ్, నక్క శ్రీనివాస్, న్యాయవాది శ్రీకాంత్, నర్సింగరావు, వెంకటేష్, సలీమ్, మహిళ నాయకురాలు జుబేదా బేగం, జ్యోతి తదితరులు పాల్గొన్నారు..

## క్రీడలు మానసిక వికాసానికి దోహదం చేస్తాయి

**– టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.**




కూకట్ పల్లి నవంబర్ 03(వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి లోని పుల్లారి నారాయణదాస్ కళ్యాణ మండపం లో జరిగిన 5వ నేషనల్ లెవల్ ఓపెన్ కరాటే %ట% కుంగ్ ఫు %ట% తాయిక్ వండ్ ఛాంపియన్ షిప్ 2024. ఈ కంపిటీషన్ కార్యక్రమంలో కర్ణాటక, మహారాష్ట్ర, బెంగళూరు, ముంబాయి, తెలంగాణ లోని నాగర్ కర్నూల్, వరంగల్, పెద్ద పల్లి జిల్లాల నుండి 450 మంది విద్యార్థులు కంపిటీషన్ లో పాల్గొన్నారు. నీయుద్ద లీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులు టి.సంతోష్ కుమార్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆటల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించి లక్ష్యం దిశగా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం ప్రతిభ కనబరించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మేడల్స్, బహుమతులు సత్యం శ్రీరంగం చేతులమీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో షీ టీం లక్ష్మి రుద్రమ దేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఫౌండర్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, రవి, శ్రీధర్, సత్య శంకర్ తదితర మాస్టర్లు, అకాడమీ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఒడిశా వాసులతో కలిసి ప్రిథ్వీరాజ్ ఘనంగా దీపావళి వేడుకలు

**– కాళీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన మాదిరి ప్రిథ్వీరాజ్.**



పటాన్చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్: ఎమ్ డి ఆర్ ఫౌండేషన్ కో–ఫౌండర్, బీఆర్ఎస్ యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ ముదిరాజ్ ఒడిశా వాసులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. పటాన్ చెరు పట్టణంలోని గౌతమ్ నగర్ లో నిర్వహించిన సంబరాల్లో భాగంగా ఆయన కాళీ మాత విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వయంగా భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు.

## నేడు పలు కాలనీ లో కరెంటు అంతరాయం



కూకట్ పల్లీ నవంబర్ 03 (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లీ సర్కిల్ అల్విన్ కాలనీ డివిజన్ లో సోమవారం 4 వ తేదీ రోజు 33/11కె వి శంషి గూడ సబ్ స్టేషన్ నుండి వెలువడే 11కేవి పి జె ఆర్ నగర్ ఫీడర్‌పై విద్యుత్ ఉదయం 10:30నుండి సాయంత్రం 4 గంటల వరకు 11కేవీ పీడర్ పీజేఆర్ నగర్, ఝుమ్మభూమి కాలనీ, శివమ్మ కాలనీ, సుభాష్ చంద్ర బోష్ నగర్ మరియు మహావీర్ నగర్ ప్రాంతాలకు మరమ్మతులు జరుగుతున్నాయని భాగ్యనగర్ సబ్డేషన్ ఏ ఈ తెలిపారు.

## సంగారెడ్డి వసతి గృహంలో విద్యార్థుల సంబరాలు



సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్: డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచడంతో సంగారెడ్డి లోని సమీకృత వసతి గృహంలో విద్యార్థులు ఆదివారం సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు ఒకరినొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. పెరిగిన చార్జీల గురించి వసతి గృహ వార్డెన్ మల్లికార్జున్ విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో సహా సాంఘిక సంక్షేమ సహజ అధికారి శంకర్ పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన హాస్టల్ విద్యార్థులు

పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ గురుకులాలలో చదువుతున్న విద్యార్థులు కోసం డైట్ చార్జీలు పెంచిన విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచినందుకు పటాన్చెరులోని స్థానిక ఎస్సీ బీసీ హాస్టల్ లో విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కి, మంత్రి దామోదర్ రాజనర్సింహకు, ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, హాస్టల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన కార్పొరేటర్ శ్రీనివాసరావు



కూకట్ పల్లీ నవంబర్ 03(వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లీ మున్సిపల్ హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సెవెన్ హిల్స్ శేషాద్రి బ్లాక్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను ము ప్రారంభించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఓపెన్ జిమ్ ఏర్పాటుకు శేషాద్రి బ్లాక్ అసోసియేషన్ వారు ముందుకు రావడం చాలా అభినందించదగ్గ విషయమని, మారుతున్న జీవన విధానంతో మన లైఫ్ స్టయిల్ లో మానసిక ఒత్తిడితో అనేక మంది మానసిక రుగ్మతలకు గురవుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు జిమ్ లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ప్రస్తుత జీవన విధానంలో ప్రతి ఒక్కరూ విధిగా వ్యాయామలు చెయ్యటం ఎంతో అవసరమని, ఆరోగ్యం బాగుంటే మనిషి ఏదైనా సాధించగలడని, ఆరోగ్యమే మహా భాగ్యం అని, కాబట్టి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో శేషాద్రి బ్లాక్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల సేవా కేంద్రం ప్రారంభించిన ఎంఈఓ



సంగారెడ్డి వస్తావా తెలంగాణ న్యూస్ ప్రతినిధి అనీల్ కుమార్ : సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండల కేంద్రమైనా రాయికోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్బిఐ ఖాతాదారుల సేవా కేంద్రాన్ని మండల విద్యాధికారి వి. అంజయ్య స్థానిక నాయకులు తుకారాం తో కలిసి రిబ్బెన కత్తిరించి ప్రారంభించారు. ఎస్బిఐ గ్రామీణ ప్రాంతాల్లో సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం శుభసూచికమన్నారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమం లో నిర్వాహకులు జి. గోపాల్,మాజి సర్పంచ్ నాగార్జున, స్థానికులు సోన్నాయిల రవి,అల్గోల్ రాజు,నర్సింలు,శీను,ఖదీర్,ప్రకాష్ రెడ్డి,జహీర్,లింగం,పెంటయ్య, సాయిరాం తదితరులు ఉన్నారు.

## తెలంగాణలో ఎక్కడ చూసినా ధర్నాలు జరుగుతున్నాయి: మాజీ మంత్రి



సిద్ధిపేట,వాస్తవ తెలంగాణ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా ధర్నాలు జరుగుతున్నాయని మాజీ మంత్రి హరీశ్ రావు దుయ్యబట్టారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో ఆదివారం మాజీ మంత్రి హరీశ్రావు పర్యటించారు. ఈ ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి రైతుల ఓట్లు కావాలి కానీ.. వారు పండించిన వడ్లు మాత్రం వద్దంటున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి తెలంగాణలో రైతుల పరిస్థితి ఎలా ఉందని ఒక్క రోజైనా రివ్యూ చేశాడా? ఒక్క అధికారినైనా అడిగాడా? అని ప్రశ్నించారు.

# న్యాయం చేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ ను ఆశ్రయించిన ఎం సందీప్తి.

- ఎం సందీప్తికి న్యాయం చేస్తాం.
- నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్.




/ వికారాబాద్: శారీరక మరియు మానసిక హింసతో బాధపడుతున్న ఓ మహిళ అయిన ఎం సందీప్తి, నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీకి ఆశ్రయించింది. ఆమె దిక్కుతోచని స్థితిలో ఉన్న సమయంలో, తన పిల్లల ఆత్మహత్య గురించి ఆలోచించినప్పుడు, నేషనల్ హ్యూమన్ రైట్స్ వారికి సమాచారం అందించారు. తల్లిని, పిల్లలను కాపాడి, ధైర్యం ఇచ్చిన హ్యూమన్ రైట్స్ సభ్యులు, ఆమెకు కౌన్సిలింగ్ అందించారు. ఈ సందర్భంగా, న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు, దీంతో ఆమెకు మరియు పిల్లలకు ఆశాజనక పరిష్కారాన్ని అందించారు. సందీప్తి తన అత్తమామలు మరియు చిన్నమామలు తనపై అనేక రకాలుగా నష్టాలను కలిగించడం, తనను అనేక సందర్భాల్లో తప్పుపట్టడం, కాలయాపన చేయడం వంటి చర్యలపై నిరసన వ్యక్తం చేసింది. ఆమె అత్తమామలు టీచర్స్ అయినా కనికరం లేకుండా ప్రవర్తిస్తున్నారని వివరించింది. సందీప్తి న్యాయం కోసం నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్, పోలీస్ వారు, సీ టీం, మహిళా సంఘాలను ఈ సమస్య పరిష్కారం కోసం ఆమెకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ట్రెజరర్, మహబూబాబాద్ జిల్లా రామరాజు, యాకయ్య, శ్రీరామ్ నవీన్ వంటి ప్రముఖులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు మెరుగైన సేవలను అందిస్తాం.

- కందుకూరు డివిజనల్ ఏ డి ఈ శంకర్.



మహేశ్వరం, న్యూస్ ప్రతినిధి, నవంబర్ 3: వినియోగదారులకు మెరుగైన సేవలను అందిస్తామని, విద్యుత్ వినియోగదారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను త్వరలోనే పరిష్కరిస్తామని ఏ డి ఈ శంకర్ పేర్కొన్నారు. ఆదివారం తుక్కుగూడ ఏడీఈ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వినియోగదారుల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన సేవలను అందించడమే సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం అని ఆయన తెలిపారు. కరెంట్ సరఫరా లో ఏమైనా సూచనలు సలహాలు ఉంటే విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు. మహేశ్వరం నుండి 8, బాలాపూర్ నుండి 8, పహాడి షరీఫ్ నుండి 6, కందుకూరు నుండి 5, మొత్తం 27 ఫిర్యాదులు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. స్వీకరించిన ఫిర్యాదులను పరిశీలించి త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన విద్యుత్ వినియోగదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఏఈ చక్రపాణి, కందుకూరు ఏఈ వేణుగోపాల్ రెడ్డి, బాలాపూర్ ఏఈ రాజు, జేఏవో భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు మన జన్మ హక్కు.

- ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి.
- మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.



మహేశ్వరం, న్యూస్ ప్రతినిధి, నవంబర్ 3: ప్రజాస్వామ్యంలో యువతకు ఓటు హక్కు ఎంతో ముఖ్యమని, ఓటు హక్కు జన్మ హక్కు అని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు వేసే హక్కును యువత పొందేందుకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ, యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈనెల ఇరవై ఎనిమిది వరకు కొత్తఓటు నమోదుతో పాటు సవరణలు, అభ్యంతరాలకు ఎలక్షన్ కమిషన్ అవకాశం ఇచ్చిందని ఆయన తెలిపారు. ఈ నెల తొమ్మిది పదవ తేదీలలో డీఎల్వోలు మీ మీ ప్రాంతాల్లో అందుబాటులో ఉండి ప్రక్రియను పూర్తి చేస్తారని ఆయన చెప్పారు. తుది జాబితాను జనవరి ఆరు 2025 లో ప్రకటిస్తారని ఆయన పేర్కొన్నారు. కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమం తుక్కు గూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోనూ తమ కార్యాలయ సిబ్బంది చేస్తున్నారని, ఎవరైనా ప్రభుత్వ ఆదేశానుసారం గుర్తింపు కార్డు ఆధార్ కార్డుతో పాటు కరెంటు బిల్లు తో వస్తే సరిపోతుందని ఆయన తెలిపారు. ఓటరుగా నమోదు చేసుకునేందుకు యువత ఆసక్తి చూపాలని ఆయన అన్నారు. కుల గనణతో బీసీలకు రాజకీయ అవకాశాలు మెరుగుపడతాయని ప్రతి ఒక్కరు అధికార యంత్రాంగానికి సహకరించి కులగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

# చిన్నారిని ఆశీర్వదించిన నర్సంపేట శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవరెడ్డి



వరంగల్ జిల్లా: చెన్నారావుపేట రిపోర్టర్ నవంబర్ 3 చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన వజ్జంతి తులసి రంజిత్ దంపతుల కుమార్తె స్రావిక నూతన వస్త్ర అలంకరణ ఫంక్షన్ కి ముఖ్య అతిథిగా హాజరైన శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవరెడ్డి చిన్నారిని ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో వీరి వెంట పీసీసీ సభ్యులు పెండెం రామనంద్,మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్,జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాదు మధుసూదన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి నర్సంపేట మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, నర్సంపేట ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, చెన్నారావుపేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ ఈర్యా నాయక్ బొంత శ్రీను జోరు వీరయ్య గౌడ్ మెంతుల రమేష్ వెంకన్న బక్కన్న పోలేపెల్లి భిక్షపతి తోట రాము ఎల్ల గౌడ్ లక్క విజయ్ లక్కరాజు కందిక ప్రవీణ్ కుమార్ మహమ్మద్ కయాజ్, మైదం రాకేష్ శివ రాజు సుమన్ వెంకన్న రమేష్ సుమన్ తదితరులు పాల్గొన్నారు..

# పుట్టినరోజు వేడుకలో కీసర



మోతె నవంబర్ 3 (ప్రతినీధి) మోతె మండలం హుస్సేనబాధ్ గ్రామ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నంద్యాల మంజుల గారి మనుమని మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారుడుని ఆశీర్వధించినమోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డిఇట్టి కార్యక్రమం లోగ్రామనాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు.

- మహేశ్వరం విద్యుత్ ఎఈ చక్రపాణి.



మహేశ్వరం, న్యూస్ ప్రతినిధి, నవంబర్ 3: నేడు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని మహేశ్వరం విద్యుత్ ఏఈ చక్రపాణి ఒక ప్రకటనలో తెలిపారు. మహేశ్వరం మండల కేంద్రంలోని శివగంగా ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించుటకై విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని ఆయన తెలిపారు. మహేశ్వరం మండల పరిధిలోని తుమ్మలూరు, సిరిగిరిపురం గ్రామాల్లో ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు. సంబంధిత విద్యుత్ వినియోగదారులు, రైతులు, విద్యుత్ అధికారులకు సహకరించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

# నూతన పట్టువస్త్రాలంకారణ వేడుకలో పాల్గొన కీసరసంతోష్ రెడ్డి



మోతె అక్టోబర్ 3(ప్రతి నిది )మోతె మండలం హుస్సేనబాధ్ గ్రామ కాంగ్రెస్ నాయకులు వెంపటి కొండల్ రాజేశ్వరి గార్ల కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొని ఆశీర్వధించిన మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ఇట్టి కార్యక్రమంలో గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సైదాబాద్ పోలీస్ స్టేషన్లో డీసీపీ సమావేశం

రాత్రి వేళల్లో రహదారులపై సంచరించే, నిర్మానుష్య ప్రాంతంలో గుమిగూడే ఆకతాయిలపై చర్యలు తీసుకుంటామని సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ హెచ్చరించారు. ఆదివారం సైదాబాద్ పోలీస్ స్టేషన్లో స్థానికులతో అయన సమావేశమయ్యారు. పలు ఏరియాలలో గస్తీ పెంచాలని, అసాంఘిక కార్యకలాపాలు చేపట్టే వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు. తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని డీసీపీ హామీ ఇచ్చారు.

# కోర్టును ఆశ్రయించిన బాధిత జర్నలిస్టులు....!

- గవర్నర్,ముఖ్యమంత్రి, ప్రజావాణి ఇన్చార్జి చెన్నారెడ్డి,
- ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి,
- పౌర సమాచార సంబంధాల శాఖ కమిషనర్, మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నుండి కూడా కార్డులు మంజూరు చేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ
- పట్టించుకోకపోవడంతో నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనే నిరసనలు,ఆందోళనలు.

మహబూబాబాద్ నవంబర్ 03 మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వివిధ మీడియా సంస్థలలో వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న జర్నలిస్టులు గత సంవత్సరం పై కాలంగా పలుమార్లు 200 పైగా ప్రజావాణిలో దరఖాస్తులు అందించారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని దరఖాస్తులు ఇచ్చిన జిల్లా కలెక్టర్/మీడియా కమిటీ చైర్మన్ అద్వైత్ కుమార్ సింగ్ పట్టించుకోకపోవడంతో కొంతమంది ఆఖరుకు కోర్టును ఆశ్రయించిన జర్నలిస్టులకు ఇస్తానని తెలిపి,కోర్టును ఆశ్రయించిన జర్నలిస్టులకు నేటికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో విస్కు చెందిన జర్నలిస్టులు హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ ను కోర్టును ఆశ్రయించిన జర్నలిస్టులు కోర్టు ఆర్డర్ కాపీలతో పాటు తమకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందించడంతో పరిశీలించిన పిదప జిల్లా కలెక్టర్ కు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయమని లేఖ ద్వారా తెలిపిన నేటికీ ఎటువంటి సమాచారం ఇవ్వకుండా కోర్టు ను ఆశ్రయించిన జర్నలిస్టులను పదే పదే తిప్పుతుండడంతో విసుకు చెందిన జర్నలిస్టులు పలుమార్లు కలెక్టర్ గారిని అడిగినప్పటికీ ఇంకా నాకు ఎటువంటి ఆదేశాలు రాలేవని జర్నలిస్టులను తిప్పుతుండడంతో,జర్నలిస్ట్ అందరు కలిసి హైదరాబాద్ కమిషనర్ కార్యాలయానికి వెళ్లి సమస్య తీవ్రంగా ఉంది అని విన్నవించగా వెంటనే స్పందించి హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం నుండి స్వయంగా రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఫోన్ చేప్పినప్పటికీ నేను పరిశీలించి వెంటనే ఇస్తానని తెలిపారు.కానీ హైదరాబాద్ నుంచి ఇక్కడికి రాగానే ఇంకా నాకు ఎటువంటి సమాచారం రాలేదు. కమిటీ సభ్యులు మీటింగ్ కు రావడం లేదు నేను చేసేది ఏం లేదని మరల దాటవేత ధోరణిగా సమాధానం చెప్పిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.మరల పరిశీలన నందు చూసి చేస్తానడంతో విస్కు చెంది కమిషనర్ ను అడుగుతే జిల్లా కలెక్టర్ అడగండని జిల్లా కలెక్టర్ అని అడుగుతే కమిషనర్ ని,డి పి ఆర్ ఓ అడగండి అంటూ రోజు సమాధానం దాటవేయడంతో విసుగుచేంది సమస్య పరిష్కారం అయ్యేంతవరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనే నేడు నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో కోర్టును ఆశ్రయించిన జర్నలిస్టులకు అక్రిడేషన్ మంజూరి చేసేంతవరకు నిరసనలు ధర్నాలు చేస్తామని జర్నలిస్టులు తెలిపారు....

# మండల కేంద్రంలో మరో దారుణ హత్య



న్యూస్ చిన్న శంకరంపేట్ నవంబర్ 4 మండల కెంద్రంలొ మరో దారుణ హత్య జరిగింది గత పది రోజుల క్రితం హత్య జరిగిన సంఘటన మరువకముందే మరో హత్య జరిగింది, మండల కేంద్రంలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి గుట్ట వద్ద బస్టాండ్ లో మరో గుర్తు తెలియని వ్యక్తిని హత్య చేసి నిప్పంటించారు, ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి రామయంపేట్ సిఐ వెంకట్ రాజా గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్ మరియు డాగ్ స్క్వాడ్ హత్య ప్రదేశాన్ని పరిశీలించారు, వరుస హత్యలు జరగడంతో స్థానికులు భయందోనాలకు గురవుతున్నారు, మొదటి హత్య లాగే బండరాయితో కొట్టి చంపిన విధంగా ఉండడంతో ఈ రెండు హత్యలు ఒకే వ్యక్తి చేసినట్టుగా అనుమానం వ్యక్తం చేశారు, ఎవరైనా గ్రామంలో అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలియజేశారు, ఈ హత్య ఉదంతాలను సీసీటీవీ ఫుటేజ్ ల ద్వారా విచారణ జరుపుతామన్నారు, ఈ హత్యకు పాల్పడిన దుండగులను తొందరలోనే పట్టుకుంటామని తెలిపారు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్టు తెలియజేశారు.

# దళితుల ఐక్యతకు పాటుపడాలి.

- దళితులు ఐక్యంగా ఉంటూ రాజ్యాధికారం కోసం పాటుపడాలి...



వరంగల్ జిల్లా:చెన్నారావుపేట రిపోర్టర్ నవంబర్ 3 ఈ రోజు చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి వరంగల్ జిల్లా కన్వీనర్ కడారి కుమార్, కో కన్వీనర్ సాదు నర్సింగారావు, ఉసిల్ల దయాకర్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ఆగస్టు 1వ తారీఖున సుప్రీంకోర్టు ఆయా రాష్ట్రాలు ఎస్సీలను వర్గీకరించుకోవచ్చని ఇచ్చిన జడ్జిమెంట్ రాజ్యాంగ విరుద్ధమని దళితుల మధ్య విద్వేషాలు సృష్టిస్తూ మాల మాదిగలను విడగొట్టడానికి కుట్రలు పందుతున్నారని దళితులంతా ఐక్యంగా ఉండి తమ హక్కులను అలాగే రాజ్యాధికారం కోసం పాటుపడాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం చెన్నారావుపేట ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చెన్నారావుపేట మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాలు ఇవ్వడం జరిగింది. చెన్నారావుపేట మండల కన్వీనర్ గా కడగండ్ల యాకయ్య, కో కన్వీనర్లుగా బొల్లె పల్లి మల్లస్వామి, పోతురాజు నరసయ్య, శీలం శంకర్, సాదు రాజులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడగండ్ల అశోక్ రావు, ఆశోధ నర్సింగం, పత్రి అశోక్, కారు కరుణాకర్, కంచరదాసు రాజు, కనుకుల శ్రీను, సాలయ్య,బాబు, పత్యం కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విజ్ఞాన యాత్ర

- హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ థీమ్ పార్క్ ను సందర్శించండి.





హైదరాబాద్, నవంబర్ 3, వార్తా వేదిక సూర్య:-జంట నగరాలలోని పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు శుభవార్త హైదరాబాద్ నగరంలో జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 51 లో హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి (హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సివరేజ్ బోర్డ్ - జలమండలి) ఆధ్వర్యంలో ఎంతో విజ్ఞానాత్మకంగా సాంకేతికంగా వినోదాత్మకంగా సుందరీకరించబడిన రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ థీమ్ పార్క్ నిర్మించడం జరిగింది ఇందులోనే ప్రత్యేకతలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి కావున పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు విజ్ఞాన యాత్ర క్రింద ఈ థీమ్ పార్కును సందర్శింపజేసినట్లయితే విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని జలమండలి అసిస్టెంట్ డైరెక్టర్ ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి డాక్టర్ జాల సత్యనారాయణ తెలియజేశారు. ఈ థీమ్ పార్కు సందర్శనలో విద్యార్థులు వర్షపు నీటిని ఏ విధంగా ఒడిసి పట్టుకోవాలో అనేక రకాల పద్ధతుల ద్వారా ప్రత్యక్షంగా వీక్షించి తెలుసుకోగలుగుతారు అదే విధంగా వాటర్ గేమ్ షో ద్వారా నీటి వృధాను ఎలా అరికట్టవచ్చో తెలుసుకుంటారు అదేవిధంగా ఏ ఏ పంటలకు ఎంత శాతం నీరు ఖర్చవుతుందో తెలుసుకుంటారు ఎలాంటి నల్లలు బిగించుకోవడం వల్ల నీటిని తక్కువ మొత్తంలో వినియోగించవచ్చును తెలుసుకుంటారు మాట్లాడే చెట్టు టాకింగ్ ట్రీ చెట్ల యొక్క ప్రాముఖ్యతను వివరిస్తుంటే విద్యార్థులు ఎంతో విస్మయానికి గురవుతారు చోట బీమ్ యానిమేషన్ చిత్రం వాటర్ డ్రాప్ జర్నీ విద్యార్థులను ఆలోచింపజేస్తాయి ఇంకుడు గుంతల నిర్మాణం వాటి ఉపయోగం గురించి అవగతం చేసుకోగలుగుతారు కాబట్టి ఇలాంటి విజ్ఞాన యాత్రలను విద్యార్థులకు చూపించడం వల్ల సామాజికపరంగా ప్రకృతి వనరుల లభ్యత వాటి సద్వినియోగం గురించి కూడా విద్యార్థులలో అవగాహన కల్పించినట్లు అవుతుంది కావున ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ టి సురేందర్ తెలియజేశారు పాఠశాలలు థీమ్ పార్క్ సందర్శన కోసం కావలసిన గైడెన్స్ తమ సంస్థ ద్వారా అందజేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ థీమ్ పార్క్ సందర్శన గురించి మరిన్ని వివరాల కోసం 998 998 5102 లేదా 9848 330 225 నంబర్లలో సంప్రదించవచ్చు అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794